విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 71 | శనివారం 4. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## అయోధ్య విరాళాల చోరీ కేసు..

హైదరాబాద్ తెలంగాణ వాణి)



అయోధ్య రామ మందిర విరాళాల చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆందోళన వ్యక్తం చేసింది. రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోందని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విచారం వ్యక్తం చేశారు. తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దుకుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన ను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలని హోసబలే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. ఈ కేసులో దర్యాప్తు జరు గుతున్నందున నిందితులకు శిక్ష పడే వరకు సంయమనం పాటిం చాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

## ఏపీ, తెలంగాణలో 3 రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకా కుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## కాంగ్రెస్, భారాసల నాటకాలకు జనం నవ్వుతున్నారు



- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- 'ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు.
- అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయి.
- గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి.
- మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం.
- కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం.




# అబద్ధాల పునాదుల మీద ఆర్థిక వ్యవస్థను నిర్మించలేం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని రూ.8.21 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు
- రెండున్నరేళ్లలో గత ప్రభుత్వ అప్పులకు రూ.2.08 లక్షల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాం
- డెట్ రీస్ట్రక్చరింగ్‌తో రాష్ట్రానికి రూ.22,142 కోట్ల భారం తగ్గించాం
- సింగరేణిపై అసత్య ప్రచారం ఆపాలి.. బొగ్గు మాయమైందన్న ఆరోపణలపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు
- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక సంస్కరణలు చేపట్టింది

హైదరాబాద్ తెలంగాణ వాణి)

అబద్ధాలను ప్రచార అస్త్రాలుగా మార్చుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఇకపై సహించబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు, కేటీఆర్ చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యాలు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం క్రమశిక్షణతో పనిచేస్తుంటే, ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాలు గోబెల్స్ తరహా ప్రచారానికి పాల్పడుతున్నాయి, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినకూడదనే ఉద్దేశంతో ఇప్పటివరకు సంయమనం పాటించాం, అయితే నిరంతరం సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న విషప్రచారానికి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# రోషం, పౌరుషం ఉంటే రాజీనామాకు సిద్ధమని చెప్పండి

### మాజీ మంత్రి హరీష్, కేటీఆర్‌లకు జూపల్లి సవాల్



- అప్పులపై చర్చించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రెస్ క్లబ్ కు చేరుకున్న మంత్రి
- అప్పులపై తాను కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు చాలా వివరంగా లేఖ రాశారు
- ప్రభుత్వం తీసుకున్న అప్పులు మాత్రమే రూ.4.17 కోట్లుగా హరీశ్‌రావు పేర్కొన్నారు.
- కాళేశ్వరం కార్పొరేషన్, మిషన్ భగీరథలపై తీసుకున్న అప్పులు చెప్పలేదు
- హరీష్ రావు చెప్పే లెక్కలు నిజమే అయితే రాజీనామా చేస్తా

## మూడు షిఫ్టుల్లో పనులు.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో పనుల పురోగతి సమీక్ష
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని పూర్తి చేయాలి
- రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్‌లో ఉండాలి
- ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులతో శంకుస్థాపన
- 2027 డిసెంబర్‌లో కొత్త హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి ప్రారంభం..
- ఈ ప్రాజెక్టుల్లో మనసుపెట్టి పనిచేసే ఇంజినీర్లను పెట్టండి..

## వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ



- హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800ఎ విమానం
- జులై 1న ఎంఎస్‌టీసీ ద్వారా వేలం నిర్వహించిన ఈడీ
- ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందిన విమానం



# ఎస్ఎల్బీసీ సొరంగం పనుల్లో 'భద్రత'కే పెద్దపీట

- ప్రమాదాల నివారణకు ఎన్జీఆర్ఐ నివేదిక అమలు
- కాళేశ్వరం బ్యారేజీల పరిశోధనల్లోనూ భాగస్వామ్యం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2


## కేంద్రంతో కొనుగోలు చేయించాలి

- మంత్రి వివేక్ వెంకటస్వామి
- సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి పై సమీక్ష
- జిల్లాలో యూరియా కొరత లేదు

## పంటలన్నీ కేంద్రమే కొనాలి



- రాష్ట్రాలపై భారం వద్దు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖరీఫ్ సాగుపై అధికారులతో సమీక్ష..
- సన్న వరి రకాల ఎంపికపై ప్రత్యేక దృష్టి
- విత్తన లభ్యత, బోనస్‌పై పకడ్బందీ ప్రణాళిక


3


## 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలని సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ



- పోలీస్ ఉద్యోగాలకు పోటీ పడే యువత ఎక్కువ శాతం పేదవారే
- నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లవచ్చొద్దు
- 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రభుత్వమే చెప్పినా ఇప్పటిదాకా భర్తీ మాత్రం చేయడం లేదు
- బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి హామీ ఇవ్వకున్నా 47 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశాం

# చీము, నెత్తురు ఉంటే మంత్రి జూపల్లి రాజీనామా చేయాలి..



- మాజీ మంత్రి హరీష్ రావు
- 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ.1,86,087 కోట్లు
- నాకు రాసిన ఉత్తరంలో రూ.1,77,058 కోట్లు అని చెప్పుండు.
- మరి ఆ రూ.10 వేల కోట్లు ఎక్కడికి పోయినయి..?
- సింగూరు మరమ్మతు చేపట్టాలి..

## 5 ఎకరాల వరకు 'రైతుభరోసా' నిధులు విడుదల

- నాలుగో రోజుకు చేరిన నిధుల పంపిణీ..
- సకాలంలో పెట్టుబడి సాయం..
- నేరుగా తమ అకౌంట్లలోకే డబ్బులు రావడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు



## తెలంగాణ సాయుధ పోరాటజ్వాల.. దొడ్డి కొమురయ్య



నిజాం నిరంకుశత్వానికి, దొరల దాష్టీకాలకు మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భారత కమ్యూ నిస్టు పార్టీ నేతృత్వంలో భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన 'తెలంగాణ సాయుధ పోరాటం'ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపా ర్జించుకుని నిత్యనూతన చైతన్య ప్రవంతిగా వెలుగొం దుతూనే ఉంది.తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం మార్మోగి పోయింది. వేలాది గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాయి. పది లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి.బాంచెన్ దొరా ... నీ కాళ్ల మొక్కుతా'అన్న పీడిత ప్రజానీకం ఆయుధాలు చేబూని దొరల,భూస్వాము ల,పెత్తందారుల అరాచకా లను అంతమొందించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అనగానే మొట్టమొద టగా స్ఫురించే విప్లవ జ్వాల దొడ్డి కొమురయ్య.'భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం'అనే నినాదాలుగా మారుమోగిన ఉద్యమం క్రమంగా'తెలంగాణ సాయుధ పోరాటం'గా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన భూమికగా నిలిచింది. జనగామ జిల్లాలోని కడివెండి గ్రామంలో కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో దొడ్డి కొము రయ్య 1927 ఏప్రిల్ 3 నాడు జన్మించాడు.తెలంగాణలో భూస్వాముల,దొరల దోపిడి- దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య.

విస్నూరు గ్రామంలోని నిజాం తొత్తు అయిన దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి 60 గ్రామాల ను తన అధీనంలో ఉంచుకు ని అక్కడి ప్రజానీకం పట్ల అతి క్రూరంగా వ్యవహరించారు. ఆయన తల్లి జానకమ్మ దొర సాని కడివెండి గ్రామంలో ఉండి ప్రజల చేత'దొరసాని' అని పిలిపించుకోవడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించే వారు.ఆమె కడివెండి గ్రామాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రజానీకం పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిం చారు.అలాగే నిజాంకు తొత్తులుగా ఉన్న దొరలు, భూస్వాములు ప్రజలపై జులుం చెలాయించేవారు.

ఈ క్రమంలోనే ఆంధ్ర జన సంఘం 1930 నాటికి'ఆంధ్ర మహాసభ'గా రూపుదిద్దుకుం ది.తెలంగాణ ప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వం లో సంఘాన్ని ఏర్పరుచుకుం ది.ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం'పన్నులు చెల్లించేది లేదు'అంటూ తిరుగుబావుటా ఎగురవేసి ఉద్యమబాట పట్టారు.దీనిని సహించని దొరలు ఉద్యమాన్ని అణచ డం కోసం అనేక పన్నాగాలు పన్నారు. 944 నాటి భువనగిరి ఆంధ్ర మహాసభ భూస్వాములపై పోరాటాలకు ఆశాకిరణంగా నిలిచింది. దొరలు -భూస్వాములు కొనసాగిస్తున్న దోపిడి - దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆరుట్ల రాంచంద్రారెడ్డి కడివెండి గ్రామ ప్రజలకి చైతన్యాన్ని రగిలించారు. గొల్ల,కురుమల నాయకుడు గాను,ఆంధ్ర మహాసభలో సభ్యుడిగాను ఉన్న తన అన్న దొడ్డి మల్లయ్య ప్రభా వంతో దొడ్డి కొమురయ్య ఆ సంఘంలో చేరి దొరలకు వ్యతిరేకంగా పోరాడారు.

సంఘం పిలుపు మేరకు వందలాది మంది ప్రజానీకం 1946 జూలై 4 సాయంత్రం కడివెండి గ్రామంలో దొడ్డి మల్లయ్య నేతృత్వంలో ప్రదర్శనగా బయలు దేరారు. అంతకుముందే దొరసానికి అండగా వచ్చిన విస్నూరు రామచంద్రారెడ్డి గుండాలు కాల్పులు జరిపారు.ఫలితం గా కొమురయ్య అన్న మల్ల య్య కాలులోకి తూటా దూసుకుపోయింది.అలాగే దొడ్డి కొమురయ్య కడుపులోకి తూటా దూసుకెళ్ళినను ఆయన ఏమాత్రం అధైర్య పడకుండా ప్రతిఘటిస్తూనే ఒకదశలో ఒక్కసారిగా అక్కడికక్కడే నేలపై కుప్ప కూలి 'ఆంధ్రమహాసభకు జై', 'కమ్యూనిస్టు పార్టీకి జై'అని నినదిస్తూ వీర మరణం పొందాడు.దొడ్డి కొమురయ్య మరణ వార్తతో చుట్టు పక్కల గ్రామాల ప్రజల్లో ఆగ్రహావేషా లు రగిల్చింది.వేలాది మంది ప్రజలు ఎక్కడికక్కడ సంఘం అండతో ప్రతీకార చర్యలలో భాగంగా దొర గూండాలను తరిమికొట్టారు.

దొడ్డి కొమురయ్య వీర మర ణం తెలంగాణ సాయుధ పోరాటానికి విప్లవ జ్వాలలను రగిలించింది.క్రమంగా సంఘం పిలుపుతో ప్రజలు సాయుధ మార్గం దిశగా ఉద్యుక్తులు అయ్యారు.ఆ రకంగా దొడ్డి కొమురయ్య హత్యతో శాంతి యుతంగా సాగుతున్న రైతాంగ ఉద్యమం ఎగిసిప డిన కెరటంలా ఒక్కసారిగా సాయుధ విప్లవోద్యమంగా మారింది.ఈ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది ఉద్యమకారులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించడాన్ని తెలంగాణా సమాజం ఏనాటికి మరచి పోదు.తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి'గా దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా డు. అంతిమంగా అశేష ప్రజా హృదయాలలో చిరస్మరణీ యమైన స్థానాన్ని పదిలపర చుకున్న దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో 'వేగుచుక్క'గా వెలుగొందుతూనే ఉంటారు.



( జూలై 4 దొడ్డి కొమురయ్య
80 వ వర్ధంతి )

జె.జె.సి.పి.బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్:94933 19690

## సింగిల్ విండో పాలక వర్గాల నియామకం

- తాడికల్ సింగిల్ విండో ఛైర్మన్ గా కీసర సంపత్
- మెట్పల్లి సింగిల్ విండో ఛైర్మన్ గా గాజుల మహేష్

**శంకరపట్నం:జులై 03 (తెలంగాణ వాణి విలేకరి)**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలో మూడు సింగిల్ విండోలు ఉండగా తాడికల్, మెట్పల్లి సింగిల్ విండో పాలకవర్గాల నియామకం జరిగాయి. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సహకార సంఘం శాఖ ఉత్తర్వులు వెలువరించింది. కాగా తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఛైర్మన్ గా తాడికల్ గ్రామానికి చెందిన కీసర సంపత్ నియమితులయ్యారు. డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య, గాజుల లస్మవ్వ, తుమ్మేటి కొండల్ రెడ్డి, గీట్ల గోపాల్ రెడ్డి, సంబు తిరుపతి, సుద్దాల రాజేందర్, జనగాం రాజయ్య, తిరుపతి సమ్మయ్య, పింగళి జయలక్ష్మి, తాళ్లపల్లి కొమురయ్య, ఓదెల రాజయ్య, కలకుంట్ల సత్య నారాయణరావు సభ్యులుగా నియమితులయ్యారు. అదే విధంగా మెట్పల్లి సొసైటీ ఛైర్మన్ గా మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల మహేష్, వైస్ ఛైర్మన్ గా మెట్పల్లి గ్రామానికి చెందిన పొన్నోజు సదానందం పాలకవర్గ





సభ్యులుగా నాంపల్లి శ్రీనివాస్, పెద్ది మట్టారెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, కల్వ మహేందర్ రెడ్డి, ఉప్పుగల్ల రాజిరెడ్డి, అంబాల కోటి, గాజుల నిర్మల, బొల్లిపల్లి శ్రీనివాస్, అంగిడి సారయ్య, బొమ్మెన గట్టయ్య, దుబ్బాక సమ్మక్క లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్లు కీసర సంపత్, గాజుల మహేష్ లు మాట్లాడుతూ తమ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ కు సహకరించిన మండల మాజీ జెడ్పిటిసి, టిపిసిసి మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఛైర్మన్ గా నియమించగా సొసైటీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఎన్నో ఏళ్లకి బీసీలకు దక్కిన ఛైర్మన్ పదవులు**

మండలంలో తాడికల్, మెట్పల్లి, గద్దపాక సొసైటీలు ఉండగా ఇప్పటివరకు సింగిల్ విండోలకు జరిగిన ఎన్నికలలో గెలిచిన అగ్రకులాలకు చెందిన రావు, రెడ్డి సామాజిక వర్గాల అభ్యర్థులకు ఛైర్మన్, వైస్ ఛైర్మెన్ పదవులు దక్కాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొన్నాక గత సింగిల్ విండోల పాలన గడువు అనంతరం నామినేటెడ్ నియామకాలలో భాగంగా సింగిల్ విండో పాలకవర్గాలు నియమితం కాగా తాడికల్, మెట్పల్లి సొసైటీలకు గాను మొట్టమొదటిసారిగా బీసీ సామాజిక వర్గానికి ఛైర్మన్ పదవులు ముదిరాజ్, గౌడ సామాజిక వర్గాలకు చెందిన బీసీలకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు దక్కాయి. కాగా ఇది నియామకం పట్ల ఆయా సొసైటీలోని సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే గద్దపాక సొసైటీ నియామకం జరగాల్సి ఉండగా అక్కడ కూడా ఆశావహులైన బీసీ వర్గానికి చెందిన వ్యక్తికే ఛైర్మన్ పదవి దక్కనున్నట్లుగా మండలంలో చర్చ సాగుతుంది.

## మెతుకు పెంటప్ప సేవలు మరువలేనివి

**రాష్ట్ర రాజకీయ వ్యవహార కమిటీ ఛైర్మన్ వాసాల రమేష్**

**కరీంనగర్:జులై 03 (తెలంగాణ వాణి)**



పద్మశాలి జిల్లా చేనేత సహకార సంఘం వ్యవస్థాపకుడు,స్వాతంత్ర సమరయోధుడు మెతుకు పెంటప్ప పద్మశాలి సమాజా నికి చేసిన సేవలు మరువలే నివని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ వాసాల రమేష్ అన్నారు. కరీంనగర్ లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం నివాస ప్రాంగణంలో మెతుకు పెంటప్ప వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసాల రమేష్ హాజరై మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం జిల్లాలో మొట్టమొదటి సారిగా చేనేత కార్మికుల ఉపాధి కోసం చేనేత సహకార సంఘాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు. కరీంనగర్ లోని నిరుపేద పద్మశాలి కుటుంబాల కోసం పద్మనగర్,మార్కండేయ కాలనీ ఏర్పాటు చేసినార న్నారు.పద్మశాలి కుటుంబాల పేద విద్యార్థులు విద్య అభ్యసించేందుకుగాను కరీంనగర్లో పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ లో కీలకపాత్ర పోషించా డని అన్నారు.చేనేత కార్మికు ల నివేషణ స్థలాల కోసం కృషి చేస్తాడని కొనియాడారు వీరి ఆశయ సాధన కోసం పద్మశా లీలందరం ఐక్యతతో ముందు కు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు మెతుకు సత్యం,ఉపాధ్య క్షులు స్వర్గం నర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వోడ్నాల రవీందర్ ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్,జిల్లా నాయకులు వేముల చంద్ర శేఖర్,మెతుకు వంశీకృష్ణ, మెతుకు కృష్ణ చైతన్య, మెతుకు రఘువీర్,మెతుకు హరీష్ రాగ్,మెతుకు రిషి,గర్దాస్ సతీష్,అరకాల నాగేందర్ తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలు,తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,జూలై 03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలు నచ్చి అనేకమంది స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం తురుకాష్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే హుస్సేన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ మోదిన్‌తో పాటు పలువురు గ్రామస్థులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.?ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకం పెరుగుతోందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎంపీలను గెలుచుకోవడంతో పాటు మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని పార్టీ సత్తా చాటిందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు.?సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ నిర్మాణం, మూసీ సుందరీకరణ, మెట్రో విస్తరణ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను వేగవంతంగా చేపడుతున్నారని అన్నారు. కావున యువత, మేధావులు, సామాజిక కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వేదికగా చేసుకుని ముందుకు సాగాలని, పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా చూడాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ దవాఖానాలో ప్రపంచ స్థాయి అద్భుతం.

భారత్‌లోనే తొలిసారిగా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఒకే రోగికి, ఒకేసారి ఐదు అవయవాల (మల్టీ-విసెరల్) మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి దేశ వైద్య చరిత్రలో అరుదైన ఘనత సాధించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ప్లాంట్ బృందానికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉస్మానియా డాక్టర్లు తెలంగాణతో పాటు, యావత్ దేశానికే గర్వకారణమైన ఘనతను సాధించారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా భావించే మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమన్నారు. డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం 36 గంటల పాటు శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమని కొనియాడారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, అనస్థీషియా నిపుణులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు, క్రిటికల్ కేర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు, ఇతర సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే, అవయవదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోసిన అవయవదాత కుటుంబ సభ్యుల సేవాభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందిస్తూ, "అవయవదానం.. మహాదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ సమాజంలో విస్తృతంగా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా, పోటీగా వైద్య సేవలు అందించే విధంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఆరోగ్యశాఖలో సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేశామని, తాజాగా మరో 6238 పోస్టులను మంజూరు చేశామని మంత్రి గుర్తు చేశారు. పాత భవనాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే ప్రజలకు అన్నిరకాల మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తున్నారని మంత్రి ప్రశంసించారు.

## పోలీసులతో అరెస్ట్ చేయించేంత పిరికివాళ్లం కాదు : మంత్రి పొన్నం ప్రభాకర్



చర్చకు సై అని.. పోలీసులతో అరెస్ట్ చేయించేంత పిరికివాళ్లం తాము కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్ పార్క్ వద్దకు రమ్మని, ఆ తర్వాత ఫోన్ లిఫ్ట్ చేయలేదని హరీష్ రావు ఆరోపిస్తున్నారన్నారు. గన్ పార్క్ వద్దనున్న గోషా మహల్, మలక్ పేటలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటే.. అక్కడికి వెళ్లామని తెలిపారు. పదే పదే తాము ఫోన్ లిఫ్ట్ చేయలేదంటున్న హరీష్ రావు... ఆయనే రాహుల్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లు కిందిస్థాయి నుంచి వచ్చిన వ్యక్తులని తెలియదా అని నిలదీశారు. పదేళ్లుగా బీఆర్ఎస్ తో కుమ్మక్కై లాభపడిన చెంచా గాళ్లు వచ్చి.. ఏది చెప్తే అది నమ్మి ఇష్టానుసారం మాట్లాడితే చెల్లదన్నారు. గురుకులాల్లో మొత్తం టెండర్లు రూ.1142 కోట్లు అయితే.. రూ.2 వేల కోట్ల స్కామ్ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చేతిలో పేపర్లు పట్టుకుని తిరిగినంత మాత్రాన ప్రతిపక్షాల ఆరోపణలు నిజమైపోవన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుండాలనే గురుకులాలను సెంట్రలైజ్ చేశామని తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే

### కాళేశ్వరంపై సీబీఐ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

### టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు!

**కరీంనగర్ జూలై 03 (తెలంగాణ వాణి)**



బీజేపీతో బీఆర్ఎస్ లోపాయకారీ ఒప్పందం కుదుర్చుకుందని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కరీంనగర్ పర్యటనలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేంద్రంలోని బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలోని బీజేపీతో బీఆర్ఎస్ లోపాయకారీ ఒప్పందం కుదుర్చుకొని 'చీకటి సంసారం' చేస్తోందని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నుంచి వివాదాస్పద రైతు చట్టాల వరకు బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీకే మద్దతు పలికారని గుర్తుచేశారు. కాళేశ్వరం అవినీతిపై అసెంబ్లీ తీర్మానంతో సీబీఐకి కేసు అప్పగించినా కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ విషయంలో కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరితే కేటీఆర్ పారిపోయారని, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌తో పాటు అందరం డ్రగ్స్ టెస్ట్ చేయించుకుందామని పిలుపునిచ్చామని చెప్పారు. శాంతిభద్రతల రక్షణ కోసమే ముందస్తు అరెస్టులు చేశామని స్పష్టం చేశారు.

**ఆర్థిక సంక్షోభం - కాంగ్రెస్ పాలన**

గత ప్రభుత్వం చేసిన రూ. 7.5 లక్షల కోట్ల అనాలోచిత అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నభిన్నం చేశాయన్నారు. కేసీఆర్ అప్పులు చేసి ఫామ్‌హౌస్‌కే పరిమితమవగా, ఆ భారం సామాన్యులపై పడుతోందన్నారు. నెలకు వచ్చే రూ. 18 వేల కోట్ల ఆదాయంలో మెజారిటీ వాటా అప్పుల కిస్తీలు (నెలకు రూ. 6,500 కోట్ల వడ్డీ), జీతాలకే పోతోందని.. మిగిలిన కొద్ది మొత్తంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నడుపుతోందన్నారు. కాళేశ్వరం పేరిట రూ. 1.20 లక్షల కోట్లు వృథా చేశారని ఆరోపించారు. ఇన్ని క్లిష్ట పరిస్థితుల్లోనూ తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రాష్ట్రానికి రూ. 6 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందన్నారు. యాదగిరిగుట్ట ఆలయాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, పార్టీలో పాత, కొత్త కలయికతోనే పదవుల భర్తీ ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ప్రజలతో మమేకమై సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

: ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి గ్రామాల్లోనే సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రగతి సింగిడి.. జనంతో మాట.. పల్లె బాట'లిలి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో ఎమ్మెల్యే రెండు రోజుల పాటు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువత, గ్రామ పెద్దలతో సమావేశమై తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్, వ్యవసాయం, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలపై చర్చించారు.



## మాజీ కౌన్సిలర్ మసూద్ మృతి

### నివాళులర్పించిన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం, జులై 03 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్ 22వ వార్డు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు మసూద్ మరణం పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు డా. నయీమ్ ఖురేషి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న మసూద్ గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి మసూద్ భౌతికకాయాన్ని సందర్శించిన నయీమ్ ఖురేషి నివాళులర్పించారు. అనంతరం కురేషి మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే వ్యక్తిగా మసూద్ కు మంచి గుర్తింపు ఉందని, ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించి సహాయం చేసే గుణం ఉందని, ప్రజలతో కలిసిమెలిసి ఉండేవారని ఆయన కొనియాడారు.

## ప్రభుత్వ పాఠశాలల కుదింపును ఉపసంహరించుకోవాలి

### వామపక్ష విద్యార్థి సంఘాలు




**కొత్తగూడెం జులై 03 (తెలంగాణ వాణి)**

27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల క్లస్టర్ పాఠశాలలుగా కుదించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరక అజిత్, బుర్ర వీరభద్రం, మంద నాగకృష్ణ, దుర్గం ప్రణయ్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, విద్యా హక్కు పరిరక్షణ కోసం జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌ను విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎస్యూ కొత్తగూడెం పట్టణ నాయకులు హర్ష వర్ధన్, సాగర్, నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, విద్యాసాగర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సృజన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్‌లో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం




**పాల్వంచ, జూలై 3 (తెలంగాణ వాణి)**

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, సముద్రాలు, జంతు జాలం, మానవ ఆరోగ్యంపై కలిగే తీవ్రమైన హానికర ప్రభా వాలను వివరించారు. ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, పునర్వినియోగపరచదగిన పర్యావరణహిత సంచుల వాడకాన్ని ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మొదటి అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని జూలై 3, 2009న నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శుక్రవారం తప్పనిసరిగా 'ఫ్రైడే - డ్రైడే' పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జులై : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ తమ ఇళ్లలో తప్పనిసరిగా ప్రతి శుక్రవారం 'ఫ్రైడే – డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కెఆర్కె కాలనీలో డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో మున్సిపల్, వైద్య సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్లలో నీటిని ఎక్కువగా నిల్వ ఉంచడం వల్ల అందులోనే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అందుకే అవసరమైన మేరకే నీటిని నిల్వ చేసుకోవాలని, పాత్రలపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని సూచించారు. డెంగ్యూ వస్తే ప్లేట్‌లెట్స్ పడిపోయి నెల రోజుల పాటు కోలుకోలేరని, కాబట్టి అనవసరమైన నీటిని నిల్వ ఉంచకుండా వెంటనే పారబోయాలని సూచించారు. కాలనీల్లో శానిటేషన్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఇద్దరు జిల్లా అధికారులను నియమించామని, అవసరమైతే అదనపు వాహనాలతో శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, కె.ఆర్.కె కాలనీ అభివృద్ధికి, ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సుమారు రూ. 6 నుండి 7 కోట్ల నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని, త్వరలోనే ఈ పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇంటింటి సర్వే లో పాల్గొని ఫ్రైడే డ్రైడే పాటించాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.సాధన, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్ నాక్సేన్, ఆశాలు, కాలనీ ప్రజలు, మున్సిపల్, వైద్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తరలింపు పై నిర్ణయం వెనక్కి తీసుకోవాలి.

**బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్.**




**హుస్నాబాద్ జులై 3 (తెలంగాణ వాని ఆర్. సి)**

హుస్నాబాద్ పట్టణంలో ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టును ఉమ్మాపూర్ గ్రామ సరిహద్దులకు తరలించే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనేవిరమించు కోవాలని బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోర్టు నాలుగు మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండి న్యాయసేవలుఅందిస్తోందన్నారు. గతంలో ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కిషన్‌నగర్ ప్రాంతానికి తరలించడం వల్ల ప్రజలుఇప్పటికీఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. అదే తరహాలో కోర్టును కూడా ప్రజలకు దూరంగా తరలిస్తే తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కోర్టు తరలింపు అంశంపై రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆరోపించారు. ఉమ్మాపూర్ ప్రాంతానికి తగినంత బస్సు సౌకర్యం లేకపోవడంతో కేసుల నిమిత్తం వచ్చే సామాన్యులు అదనపు రవాణా ఖర్చు భరించాల్సి వస్తుందని అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం పునః సమీక్షించాలని, కోర్టు నిర్మాణానికి ఇచ్చిన అనుమతిని జిల్లా కలెక్టర్ రద్దు చేయాలని బీఎస్పీ తరఫున డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కొనసాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు వెలుపల రాజు, మాజీ జిల్లా ఇన్‌చార్జ్ దేగల వెంకటేష్, నాయకులు మారపల్లి సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవుని శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు!



**కొమురవెల్లి.జూలై.3(తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వరుసగా రెండోసారి నియమితులైన మహదేవుని శ్రీనివాస్ ని ఈరోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావం, నమ్మకం, నిజాయితీతో పనిచేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న మహదేవుని శ్రీనివాస్ కి మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం ఆయన నాయకత్వానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కొమురవెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ బాధ్యతలను అప్పగించిన జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి కి, సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలం నాయకులు, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి : క్యాతరాజు సతీష్



**చిట్యాల, జూలై 3 (తెలంగాణ వాణి):**

ఈ నెల 12న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ పిలుపునిచ్చారు.శుక్రవారం చిట్యాల సివిల్ సప్లై గోదాం వద్ద కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న దేశంలోని తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీయేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికుల హక్కులను బలహీనపరుస్తోందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. జిల్లాలోని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో జిల్లా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మిక నాయకులు ఆరెపల్లి సమ్మయ్య, కట్కూరి కుమారస్వామి, బండారి మధుకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేకనే అర్ధరహిత ఆరోపణలు

**మందమర్రి జులై 03 (తెలంగాణ వాణి విలేకరి)**

చెన్నూరు నియోజకవర్గం లో మంత్రి వివేక్ నేతృ త్వం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే బాల్కసుమన్ అర్ద రహిత ఆరోపణలు చేస్తు న్నాడని నియోజకవర్గం లో ప్యాక్షన్ రాజకీయాలు చెల్లవని గత ఎన్నికలలో ప్రజలు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పారని దీనిని బాల్క సుమన్ గ్రహించాల ని కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా చైర్మన్ పైడి మల్ల నర్సింగ్ పేర్కొన్నా రు. శుక్రవారం ప్రెస్ క్లబ్ సమావేశం లో అయన మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ సదస్సు పేరుతో కార్మికుల ను మభ్యపెట్టేం దుకు చూస్తున్నారని బి ఆర్ ఎస్ హాయంలో సింగ రేణి ని అదొగతి పాలు చేసిన ఘనత కె సి ఆర్ కే ప్రభుత్వానికే దక్కుతుంద ని అన్నారు. గతం లో పదవి విరమణ పొందిన కార్మికుడికి అదే రోజు చెక్కులు అందజేసే సంస్కృతి ఉండేదని కానీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కార్మికుడు తన లావాదే వీ లకోసం కార్యాలయాల చుట్టు తిరిగే దుస్థితి వచ్చిందని అన్నారు. సింగరేణిలా వేలకోట్ల బకాయిలకు ఆధ్యుడు కే సి ఆర్ కాదా అని ప్రశ్నిం చారు. సింగరేణి లొ గతం లొ కార్మికుల ఎంత సంఖ్య ఉన్నది బి ఆర్ ఎస్



ప్రభు త్వం వచ్చిన తరువాత ఎంత తగ్గింది చెప్పాలని డిమాండ్ చేశారు.గత సింగరేణి ఎన్నికలలో కార్మికులు ఛీ కొడతారనే భయం తో టి బి జికె ఎస్ పోటీ చేయలేదని ఇప్పు డు మరోసారి సదస్సు పేరుతో కుట్ర రాజకీ యాలకు తెరలేపారని మీ మాటలు కార్మికులు నమ్మే స్థితిలో లేరని అన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలుసునని అందుకే ఓటుతో ఓడించి ప్రజలు ఇంటికి పంపించా రని ఇప్పుడు ఉప ఎన్ని కల అంశం తీసుకు రావ డం హాస్య స్పదమని అన్నారు. బడుగు బలహీ న వర్గాలపై దాడులు చేసి ప్యాక్షన్ రాజకీయాలు చేసిన బాల్క సుమన్ కాల్చేయండి కుల్చేయం డని ఇక్కడి ప్రజలను రెచ్చగొట్టి తన రాజకీయ పబ్బం గడిపేందుకు కుట్రలు చేశాడని,ఇక్కడి ప్రజలు అమాయకులు కాదని గ్రహించాలని అన్నారు. సింగరేణి ని బి ఐ ఎఫ్ ఆర్ నుండి కాపా డిన ఘనత కాక వెంకట స్వామి కుటుంబానికే దక్కుతుందని ఆయన వారసులుగా మంత్రి వివేక్ నియోజక వర్గంలో అవినీతి రహిత పాలనతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని,పెద్దపల్లి ఎం పి వంశీ కృష్ణ పదవి విర మణ కార్మికుల కనీస పింఛన్ అమలు కోసం పార్లమెంట్ లొ నిరంతర పోరాటం చేస్తున్నారని అన్నారు. బాల్క సుమన్ ఎం పి గా ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలకు చేసింది ఏమిలేదని ఎలాంటి ఆర్థిక స్థోమత లేని బాల్క సుమ న్ నేడు కోట్ల కు ఎలా ఎది గాడని ప్రశ్నించారు.మంత్రి వివేక్ పై బాల్క సుమన్ అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశం లొ నేరువట్ల శ్రీనివాస్, సుద్దాల రాజ్ కుమార్,కనకం రాజు, ఎం డి. సామల్, పానుగంటి లక్ష్మన్,గడ్డం శ్రీనివాస్, సునీల్, విజయ్, మంతెన లక్ష్మన్,కాసిపేట సతీష్, అట్లూరి స్వామి పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలి: ఎంపీ గోడం నగేశ్

**ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూలై 03(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ గోడం నగేశ్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గత ఏడాది కాలంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ పనులు, భౌతిక, ఆర్థిక పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. గామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు, ఈజీఎస్, మెటీరియల్ వర్క్స్, 'ఏరువాక--మన ఊరు మన చేను' కార్యక్రమం, బ్యాంకు లింకేజీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వ్యవసాయ శాఖ ద్వారా పీఎంకేఎస్‌వై అమలు, యూరియా నిల్వలు, విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాలు, వైద్య ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్, విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్, పీఎం శ్రీ, మధ్యాహ్న భోజన పథకం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్, ఉద్యానవన, అటవీ, గిరిజన సంక్షేమ, క్రీడలు, పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, నేషనల్ హైవే, లీడ్



బ్యాంక్ తదితర శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ పనితీరును విడివిడిగా సమీక్షించి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలని, అభివృద్ధి పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద అర్హులైన ప్రతి జాబ్‌కార్డు దారుకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, రేషన్ బియ్యం పారదర్శకంగా పంపిణీ చేయాలని తెలిపారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో సమాన పనిదినాలు, సమాన వేతనం అమలు చేయాలని, అనుమతులు లభించిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు యూరియా యాప్ వినియోగంపై క్షేత్రస్థాయిలో సహాయం అందించాలని పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నచోట పరిష్కారం చూపాలని, నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, భైంసా సమీప జాతీయ రహదారిపై ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, బాసర వంతెనను ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ మ్యాప్‌లు లేని 14 గ్రామాల్లో సర్వేలు, 70 గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. శాఖల వారీగా అధికారులు తమ పురోగతిని వివరించారు. జిల్లాలో 1.74 లక్షల జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల కింద 2,136 గృహాలు పూర్తిచేసి రూ.146 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ.17.74 కోట్లు వ్యయం చేసినట్లు, 20 పీఎం శ్రీ పాఠశాలలకు రూ.1.34 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో 2.49 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు, 41,950 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. పీఎం కిసాన్ పథకం కింద 53 వేల మంది రైతులకు రూ.32 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌వో రాథోడ్ రమేష్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా చెరుకు రమణారెడ్డి

**కొమురవెల్లి.జూలై.3(తెలంగాణ వాణి ప్రతినిధి)**



సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని అయినపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి కి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా ఎన్నికైన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పై నమ్మకం తో నాకు పదవి ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కు మరియు జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి అలాగే, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి,జిల్లా అధ్యక్షులు ఆంక్ష రెడ్డి కి, మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి నా పై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ ఎదుగుదల కు కృషి చేస్తానని, ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో, అభివృద్ధి కొరకు పాటు పడుతనని, ప్రజా సమస్య లా పరిష్కారం కొరకు నిరంతర కృషి నీ కొనసాగిస్థానీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వము లో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమా వుతుందని, తెలిపారు

## ప్లాస్టిక్ రహిత సమాజ కోసం అందరం పాటుపడదాం

**వలస సుభాష్ చంద్రబోస్.**

**హుస్నాబాద్ జులై 3 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ పట్టణంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవ సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం పాటు పడదామని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నో చెబుదాం పర్యావరణాన్ని కాపాడుకుం దాం అనే సంకల్పాన్ని మనస్ఫూర్తిగా తీసుకుందాం అని ఆయన అన్నారు. మన ప్రకృతికి ఇచ్చే గొప్ప బహుమతి వ్యర్థాలను తగ్గించాలని ఆయన కోరారు అందరు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరం పాటు పడదామని వారు తెలిపారు గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలు వ్యర్థ రహిత సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఇప్పుడు ప్లాస్టిక్ వాడకం దుకాణాల నుండి ప్రతిరోజు ఇంటిలోకి ప్లాస్టిక్ కవర్ తీసుకొస్తున్నారని అలాంటి కవర్లు కాకుండా జూటుబ్యాగులుకుట్టించుకుని వాటిని వాడకం ఎక్కువ చేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడడం వల్ల ఆరోగ్యము రానున్న రోజుల్లో ఇబ్బందిగా ఉంటుందని నిపుణులు చెప్తున్నారని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ప్రకృతి సహజ సిద్ధమైనవి వాడుకోవాలని,మా సంకల్ప సంస్థ వైపు నుండి పర్యావరణ పరిరక్షణ కోసంవిద్యార్థులకు ప్రజలకు రెండు దశాబ్దాలుగా ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.భవిష్యత్తు లో మరెన్నో కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించే వరకు ప్రజల్లో చైతన్యం చేస్తూ మా సంస్థకు కృషి చేస్తాదని తెలిపారు.

## చదువుకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక శిక్షణలోని గిరిజన విద్యార్థులు రాణించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, జులై : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

చదువుకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక శిక్షణలోని గిరిజన విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపుని చ్చారు. శుక్రవారం ఉట్నూరులోని ప్రభుత్వ ఐటీఐ – అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో "ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026" ప్రదర్శనను ఐటీడీఏ పీఓ మంద మకరంద్ తో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నంతరం వారు విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, వారు రూపొందించిన వినూత్న సాంకేతిక ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ గిరిజన ప్రాంత విద్యార్థులు ఇంతటి అద్భుతమైన సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నేటి ఆధునిక యుగంలో కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఇలాంటి ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. టాటా భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా లభిస్తున్న ఆధు నిక శిక్షణను గిరిజన విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ, యువత పారిశ్రామిక రంగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందిం



చుకుని, భవిష్యత్తులో ఉద్యోగాలు వెతకడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఐటీడీఏ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, పీఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యం, ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇతర అధికారులు, శిక్షకులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన

**నిర్మల్--భైంసా: జూలై 03 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గణేష్‌నగర్,కిసాన్‌గల్లీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తోట రాము, కౌన్సిలర్ నిమ్మల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితాలో పేరు నమోదు ,సవరణలు, చిరునామా మార్పులు, అవసరమైన ధ్రువ పత్రాలు, దరఖాస్తు ఫారాల నింపే విధానంపై ప్రజలకు సమ గ్రంగా వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని నిర్వాహకులు కోరారు. అవసరమైన వారు హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి నిర్ణీత గడువు లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్ర మంలో స్థానిక ప్రజలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ.



**హుస్నాబాద్ జులై 3 (తెలంగాణ వాణి ఆర్ సి)**

అక్కన్నపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హెచ్‌డీపీఎస్ విధానంలో సాగు చేసేందుకు అనువైన సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా మాట్లాడుతూ ఎర్ర నేలలకు హెచ్‌డీపీఎస్ విధానం అత్యంత అనుకూలమని తెలిపారు. ఈ విధానంలో ఎకరాకు ఆరు విత్తన ప్యాకెట్లను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునివివరించారు. అలాగే, ఒకేసారి కోత నిర్వహించే అవకాశం ఉండటంతో కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గి రైతులకు అధికలాభాలుచేకూరుతాయని చెప్పారు.ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఈ పత్తి విత్తనాలను ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. ఈ డివిజన్ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్, సర్పంచ్ జన్నారపు సంపత్, వ్యవసాయ విస్తరణ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గౌన్లవానీకుంట పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ వినతి



**జమ్మికుంట, జులై 3, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్‌ను 5వ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 5వ వార్డులోని గౌన్లవానీకుంట ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో వెంటనే సర్వే నిర్వహించి, కుంట హద్దులను గుర్తించి, చుట్టూ బౌండరీ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని వార్డు ప్రజల తరపున తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.
వినతిపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ గడ్డం సుధాకర్, త్వరలోనే సర్వేయర్‌ను పంపించి కుంటకు సర్వే నిర్వహించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీనిపై కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అసెంబ్లీ సెక్రటరీ రోమాల రాజ్‌కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు దాసరి రామ్మూర్తి, శివమణి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం.

### ఆలయానికి 51 సిమెంట్ బస్తాల అందజేత.

**పెద్దపల్లి, జూలై 3 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పరిధిలోని రాజీవ్‌తండా, భీమ్లానాయక్ తండాల్లో నూతనంగా నిర్మిస్తున్న జై జగదాంబ యాడి, జై సేవాలాల్ దేవాలయాల నిర్మాణానికి ప్రముఖ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం (తండ్రి: దేవయ్య, గ్రామం: అంతర్గాం) తన వంతు ఆర్థిక సహాయంగా 51 సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు. శుక్రవారం (జూలై 3) ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను కలిసి, నిర్మాణ పనుల కోసం సుమారు రూ.15,316 విలువైన 51 సిమెంట్ బస్తాలను సమర్పించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలనే సంకల్పంతో ఈ విరాళం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలకుంట రాజేశం మాట్లాడుతూ, భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యత, శాంతి, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ నిర్మాణం వంటి పుణ్యకార్యాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నిర్మాణ పనులకు అవసరమైన సమయంలో ఆలకుంట రాజేశం అందించిన సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆయన ఉదారతను అభినందిస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

### ఎరువుల దుకాణం తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**ఇబ్రహీంపట్నం, జూలై 3 (తెలంగాణ వాణి):**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ములారాంపూర్ గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా విక్రయాలు తప్పనిసరిగా ఈ-పాస్ (యూరియా బుకింగ్ యాప్) ద్వారా మాత్రమే నిర్వహించాలని, రైతులకు బుకింగ్‌లో పూర్తి సహకారం అందించాలని డీలర్‌కు సూచించారు. అలాగే ఎరువుల నిల్వలు, అమ్మకాల వివరాలను స్టాక్ రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎఫ్‌సీఓ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎరువుల విక్రయ లైసెన్స్‌ను కూడా రద్దు చేస్తామని రాజ్‌కుమార్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల: జులై 3 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని 1వ, 18వ, 19వ, 34వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసుకున్న మహిళలకు చీరలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు చెట్టే గంగాధర్, కూతురు శేఖర్, ఏనుగుల లావణ్య రాజు, అయూబ్ ఖాన్, దుమాల రాజ్‌కుమార్, కూతురు రాజేష్ పాల్గొన్నారు. అలాగే నాయకులు దయాల శంకర్, ఖయ్యాం, గిరిధర్, గంగాధర్, ఇతర నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## విప్లవ గాయకుడు అరుణోదయ నాగన్న మృతి పట్ల సంతాపం

**హుస్నాబాద్, జూలై 3 (తెలంగాణ వాణి ఆర్.సి)**



తెలంగాణ విప్లవ గాయకుడు అరుణోదయ నాగన్న మృతి పట్ల టీవీ, రేడియో జానపద గాయకుడు గడిపె మల్లేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నాగన్న తన విప్లవ గీతాలతో తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపారని, రైతులు, కార్మికులు, ఉద్యమాల గొంతుకగా నిలిచారని ఆయన అన్నారు. ఆయన మరణం ప్రజా సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సినీ గేయ రచయితలు, అభ్యుదయ కవులు, జానపద కళాకారులు, గాయకులు నాగన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్

**జగిత్యాల: జూలై 3 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులను ఆదేశించారు. పూర్తయిన పనులకు రాజకీయ ప్రమేయం లేకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ రాజగౌడ్‌తో కలిసి ఎంపీ సమావేశాన్ని నిర్వహించారు. అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్, 15వ ఆర్థిక సంఘం, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం శ్రీ, పీఎం కుసుమ్, జాతీయ రహదారులు తదితర పథకాల పురోగతిని సమీక్షించిన ఎంపీ, పెండింగ్ పనులను ఇకపై ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు. పనులు ఆలస్యం చేసే ఏజెన్సీలపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పూర్తయిన పనులకు రాజకీయ కారణాలతో బిల్లులు నిలిపివేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొంటూ, అర్హులైన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు.



అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఏ ప్రజాప్రతినిధి కోసం వేచి ఉండి వాయిదా వేయరాదని, ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వెంటనే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో 14--15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్మూర్--జగిత్యాల--నిజామాబాద్ నాలుగు లేన్ల జాతీయ రహదారి పనులు రెండు నెలల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని, అప్పటిలోగా సుమారు 1,200 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదకర ప్రాంతాల (డార్క్ స్పాట్స్) తొలగింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి శాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాలలో కేంద్ర విద్యాలయం ఏర్పాటు కోసం తప్పనిసరిగా 10 ఎకరాల భూమి కేటాయించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్, యూఐడీఎఫ్, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ తదితర పథకాల కింద జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువుల్లో అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా) ఆర్థిక సహకారం అందజేత

**రాజపేట జులై: 03(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు తులసి అశోక్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు ఇతని పైనే కుటుంబం ఆధారపడి ఉన్నందున అట్టి కుటుంబానికి కుటుంబ పోషణ నిమిత్తం ఆర్థిక సహకారం అందించాలని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగానీ జయరాములు చేసిన విజ్ఞప్తి మేరకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ప్రతినిధి నాతి గణేష్. బాల్న రామచంద్రుడు ద్వారా ఈరోజు గ్రామంలోని వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో కుట్టు మిషన్ ను గీత కార్మికుడు తులసి అశోక్ గౌడ్ భార్య తులసి లక్ష్మికి కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు . స్థానిక గీత సొసైటీ అధ్యక్షులు బాహుపేట వెంకటేష్ గౌడు ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వృత్తిలో గాయపడి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా తాడి కార్పొరేషన్ నుండి తక్షణ సాయం నిలిపివేసిన క్రమంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ద్వారా వారి కుటుంబాలకు



ఆర్థిక సహకారం చేస్తూ భరోసా కల్పిస్తున్నందుకు కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున గీత కార్మికుల తరపున కుటుంబ సభ్యుల తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలే మహేందర్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదయ్య మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి పాముకుంట సర్పంచ్ రంగ నరేష్ రాజపేట ఉప సర్పంచ్ నమిల కేదారి తోట సత్తయ్య జెల్ల రమేష్ ప్యాట మల్లేష్ కిష్టయ్య బాల నరసయ్య వెంకటయ్య కిషోర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణకు అదనపు బీఎల్‌ఓలను నియమించాలి

**చిట్యాల, జూలై 3 (తెలంగాణ వాణి):**



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయేందుకు చిట్యాలతో పాటు పెద్ద గ్రామపంచాయతీల్లో అదనపు బీఎల్‌ఓలను నియమించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుల్ల మల్లయ్య జిల్లా కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. చిట్యాల గ్రామపంచాయతీలో ఓటర్లు అధికంగా ఉన్నందున ప్రస్తుతం ఉన్న నలుగురు బీఎల్‌ఓలకు అదనంగా మరో ఇద్దరిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. తగిన సిబ్బంది లేకపోతే అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కాకపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మండల తహసీల్దార్ వసంతరావు ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వప్న--సదానందానికి సన్మానం

**వీణవంక, జూలై 3 (తెలంగాణ వాణి):**
కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వీణవంక ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందాన్ని కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వప్న--సదానందం మాట్లాడుతూ, వీణవంక మండలంలో పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని, ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్,



డైరెక్టర్ నల్లగొని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిత మహేష్‌కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాళి



**జమ్మికుంట, జులై 3, ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అయిత మహేష్ మృతిపట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయిత మహేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, అయిత మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొని అయిత మహేష్‌కు ఘనంగా నివాళులర్పించారు

## చైతన్య నగర్ ఎస్సీ స్మశానవాటికలో నూతన సౌకర్యాల ప్రారంభం



**పటాన్‌చెరు, జూలై 3 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు చైతన్య నగర్ ఎస్సీ స్మశానవాటికలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన సొంత నిధులతో నిర్మించిన స్నానాల గదులు, విడిది గృహాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అంత్యక్రియలకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను గుర్తించి సొంత నిధులతో స్నానాల గదులు, విడిది గృహాలు నిర్మించిన మెట్టు కుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సీ సంఘం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టులు ప్రారంభం

### కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించి సరదాగా మ్యాచ్ ఆడిన ప్రోవీసీ

**పటాన్ చెరు, జూలై 3, (తెలంగాణ వాణీ రిపోర్టర్):**
హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, క్రీడలు, శారీరక దారుఢ్యం (ఫిట్ నెస్), విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, శుక్రవారం నాడు కొత్తగా అభివృద్ధి చేసిన రెండు పికిల్ బాల్ కోర్టులతో పాటు పలు ఇతర ఇండోర్ వినోద సౌకర్యాలను ప్రారంభించింది. విశ్వ విద్యాలయంలో ఇప్పటికే ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు విస్తరణగా అభివృద్ధి చేసిన ఈ కొత్త పికిల్ బాల్ కోర్టులను హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రొఫెసర్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర ప్రముఖులతో కలిసి ఒక స్నేహపూర్వక ప్రారంభ మ్యాచ్ ఆడారు. అద్భుతమైన క్రీడా విజయానికి గుర్తింపుగా, పికిల్ బాల్ కోర్టు రిబ్బను కత్తిరించి, కోర్టులను ప్రారంభించవలసింది గా జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలలో బంగారు పతకం గెలుపొందిన ఆర్కిటెక్చర్ విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్లను ప్రోవీసీ ఆహ్వానించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి, వివిధ క్రీడా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోచ్ లతో కలిసి సాంప్రదాయ పూజ నిర్వహించారు. అదే సందర్భంగా, ప్రొఫెసర్ రావు ఎయిర్ హాకీ, టేబుల్ సాకర్ (ఫూస్ బాల్), స్నూకర్/ఎయిర్ బాల్ పూల్, లూడో, వైకుంఠపాళి (స్నేక్ అండ్ లాడర్), ఇతర ఇండోర్ ఆటలతో సహా అనేక కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించారు. ఇవి



విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి మించి వినోదం, విశ్రాంతి కోసం అవకాశాలను అందిస్తాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త సౌకర్యాలు కేవలం విద్యా నైపుణ్యాన్నే కాకుండా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంపై గీతం నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కోచ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి, సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ కొత్త క్రీడా, వినోద సౌకర్యాల ఏర్పాటును ఉత్సాహంగా స్వాగతించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### స్వయంగా రక్తదానం చేసిన శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, జులై : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మావల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మావల రైతు వేదికలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డీఎంహెచ్ఓ డా. పి. సాధన, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, డీపీఓ దేవిదాస్, డా. బి. దీపిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరంలో 25 మంది యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చుని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, బట్టి సవర్గాం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సూపర్ వైజర్లు బి. సుభాష్, ఎ. సురేష్, శకుంతల, మేరీ, హెచ్ఏలు నల్ల ఈశ్వర్ రెడ్డి, పవార్ ప్రేమ్ సింగ్ , సీనియర్ అసిస్టెంట్ కారింగుల సుధీర్ కుమార్, ఎం. ఎల్. ఎచ్. పి.లు కృష్ణవేణి, ఆకాంక్ష, అశ్విని, రాధ, కె. శ్రీవాణి, మమత, తార, సజిదా, ఆశా కార్యకర్తలు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు రహిమాన్, గజానంద్ మరియు స్థానిక నాయకులు మోసిన్, ఎస్కే ఆలిమ్, కమర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## సార్ ఓటర్ సవరణ కార్యక్రమం

**జులై 3 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
చిట్యాల మండలంలోని జడలపేట గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫోలింగ్ బూత్ నంబర్ 111 పరిధిలో ఎన్యుమరేటర్ బోనగిరి మమత అంగన్వాడీ టీచర్ ఇంటింటికీ తిరుగుతూ ఓటరు సవరణకు సంబంధించిన ధరఖాస్తు ఫారాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు లేదా తొలగింపుల కోసం సంబంధిత ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆమె సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంతో పాటు, వివరాలు సరిగా ఉండేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మమత ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఎస్ఐఆర్ ఫారం నింపే విధానం పై అవగాహన



**ధర్మారం, జులై 03 (తెలంగాణ వాణి)**
ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎస్ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి ఇచ్చే ఎన్యుమరేటర్ ఫారం ఎస్ఐఆర్ ఫారం నింపే విధానంపై ధర్మారం మండల తహశీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం ధర్మారం గ్రామపంచాయతీ ఆవరణలో బి ఎల్ ఎ, బిఎల్ ఓ, వార్డు సభ్యులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ ఫారం నింపేటప్పుడు ఓటర్లు ఎలాంటి తప్పులు చేయకుండా ఉండాలని నిబంధనలను స్పష్టంగా పాటించాలని సూచించారు. మీ ఇంటికి వచ్చే బిఎల్ఎ,బిఎల్ ఓ ఇచ్చే ఫారం కింది భాగంలో మీ కుటుంబ వివరాలు ముద్రించబడి ఉంటాయి. వాటిని ఒకసారి సరిచూసుకోవాలని అన్నారు. 2002 ఓటర్ వివరాలు ఫారంపై భాగంలో ఎడమవైపున 2002 కి ముందు మీకు ఓటు హక్కు ఉంటే ఆ వివరాలు రాయాలి. లేకపోతే ఆ సమయంలో ఓటు ఉన్న మీ కుటుంబ సభ్యుల ( తల్లితండ్రులు/ బంధువులు) వివరాలు ఉదాహరణకు 18 ఏళ్లు నిండిన వారు లేదా కొత్తగా పెళ్లయిన వారు నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యుల పాత కొత్త ఫోటోలు ఆధార్ కార్డు వివరాలు మొబైల్ నెంబర్ ఫారం లో పొందుపరచాలని సూచించారు. ఈ ఫారం ను ఆన్లైన్ ద్వారా లేదా ఓటర్స్ సర్వీస్ వెబ్సైట్ ద్వారా కూడా నింపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివ, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, పాలకవర్గ సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్ కాంపల్లి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**నాగిరెడ్డిపేట మండలం జులై 3:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో రెండో విడత ఇందిరమ్మా ఇండ్లు మంజూరు చేయడం జరిగింది . అందులో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు . మండలంలోని పూరి గుడిసెలు ఉన్న 63 గృహాలకు గృహ నిర్మాణం కోసం పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.... పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అన్నారు . లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకొని బిల్లులను సకాలంలో పొందాలని సూచించారు . సమైక్యవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం కాబట్టి అన్ని రకాల సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు లబ్ధి పొందే విధంగా పథకాలను అందిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఎంపీడీవో, సూపర్ ఇండెంట్ , మండల సీనియర్ నాయకులు రామచంద్రర్ రెడ్డి, వాసురెడ్డి, నరసింహారెడ్డి , ఇతర గ్రామాల సర్పంచులు కార్యకర్తలు , గ్రామాల కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూలై 3 (తెలంగాణ వాణి):**
జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామసభల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని, హాట్‌స్పాట్లలో ఫీవర్ సర్వేలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాలు చేపట్టి, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్, శానిటేషన్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూలై 13 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ వయస్సు ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఈ ప్రక్రియను ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో పేదల సొంతింటి కల సాకారం

ఎల్లారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్‌లో దూరంగారి సిద్దుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తికాగా, గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ .. అర్హులైన పేద కుటుంబాలు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్ రామగళ్ల లక్ష్మి, తిరుపతి, శివానందం, కో–ఆప్షన్ సభ్యుడు వసీం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్‌హెచ్‌జీ మహిళల ఉపాధికి మార్గం...

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల,జూలై 03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ ఓ ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు.వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని, ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని,ఇతర ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు



రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని, దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని అన్నారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని అన్నారు. నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు.జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ ఆద్వర్యంలో అందుబాటులో ఉందని అన్నారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా డీసీసీ కార్యదర్శిగా బాణోతు భాస్కర్ నాయక్

**హుస్నాబాద్:జూలై 3(తెలంగాణ వాణి )**
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో అక్కన్నపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాణోతు భాస్కర్ నాయక్‌కు కీలక బాధ్యతలు దక్కాయి. భాస్కర్ నాయక్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐఙఙ) జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్



శ్రేణులు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తనపై నమ్మకంతో ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు బాణోతు భాస్కర్ నాయక్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు, జిల్లాకు చెందిన సీనియర్ పార్టీ నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు.భాస్కర్ నాయక్ నియామక వార్త తెలియడంతో అక్కన్నపేట మండలంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన నియామకం ఎంతగానో దోహదపడుతుందని స్థానిక నేతలు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## గీతాంజలి విద్యాసంస్థలపై అక్రమ ఫీజుల ఆరోపణలు

**చర్యలు తీసుకోవాలని పీపీడీఎస్‌యూ డిమాండ్**

**కొత్తగూడెం జూలై 03 (తెలంగాణ వాణి)**
గీతాంజలి విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర వస్తువుల బలవంతపు అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీపీడీఎస్‌యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుర్ర వీరభద్రం మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ సిలబస్ పేరుతో తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు ఒకే చోట కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. జీవో నెం.91



ప్రకారం ఫీజుల నియంత్రణ నిబంధనలు అమలు చేయాలని, జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమ వసూళ్లను నిలిపివేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు.

## కాజీపూర్ ఉపసర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్:జులై 03(తెలంగాణ వాణి)**
?రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కాజీపూర్ గ్రామ ఉపసర్పంచ్ పంజాల రమేష్‌ను శుక్రవారం రోజు మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శించారు.? కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలం కాజీపూర్ గ్రామ ఉపసర్పంచ్ పంజాల రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యం కోసం ఆయనను నగరంలోని సన్ షైన్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. రమేష్‌కు ప్రమాదం జరిగిందన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రమేష్‌ను పరామర్శించి, ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను ఆరా తీశారు. భయపడవద్దు.. ధైర్యంగా ఉండండి. మీకు అన్ని విధాలా అండగా ఉంటాం, త్వరగా



కోలుకోవాలి అంటూ ఎమ్మెల్యే ఆయనకు భరోసానిచ్చారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెంట బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఉన్నారు.

# సీజ్ చేసినా ఆగని అక్రమ నిర్మాణం

- రంగంలోకి దిగిన జీహెచ్‌ఎంసీ
- పత్రికా కథనాలతో కదిలిన యంత్రాంగం
- డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి సీరియస్
- ఏసీపీ శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యకు బాధ్యతలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

**ముషీరాబాద్ జూలై 03 (తెలంగాణ వాణి)**
ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో అధికారులు సీజ్ చేసినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఓ అక్రమ నిర్మాణంపై జీహెచ్‌ఎంసీ యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. ఈ అక్రమ ఉల్లంఘనలపై పత్రికల్లో వచ్చిన కథనాలతో స్పందించిన ముషీరాబాద్ సర్కిల్--41 డిప్యూటీ కమిషనర్ తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

**సమగ్ర నివేదిక కోరిన డిప్యూటీ కమిషనర్**
ఫిర్యాదు కాపీని అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలకు ఫార్వర్డ్ చేసిన డిప్యూటీ కమిషనర్.. సీజ్ చేసిన భవనంలో మళ్లీ నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయనే అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు వేసిన సీజ్ బోర్డును ఎవరు, ఎలా తొలగించారు? నిబంధనల అమలులో ఎక్కడ లోపం జరిగింది? ఈ వ్యవహారంలో వాస్తవాలు ఏంటి? అనే కోణంలో వివరాలు సేకరించనున్నారు. చట్టాన్ని అతిక్రమించి అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై, వారికి సహకరించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రజల్లో పెరుగుతున్న ఉత్కంఠ**
ముషీరాబాద్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ తీసుకోబోయే తదుపరి చర్యలపై ప్రస్తుతం స్థానికంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. సీజ్ చేసిన నిర్మాణాన్ని మళ్లీ ప్రారంభించిన నిందితులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఈ విచారణలో ఎలాంటి వాస్తవాలు వెలుగుచూస్తాయో వేచి చూడాలి.



## కల్హేర్‌లో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

### జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్



**సంగారెడ్డి :నారాయణఖేడ్, జులై 3 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, డీఎస్పీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభంతో పరిసర ప్రాంత ప్రజలకు మరింత వేగవంతమైన పోలీస్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఆధునిక వసతులతో కూడిన ఈ పోలీస్ స్టేషన్ ద్వారా నేరాల నియంత్రణ, ఫిర్యాదుల స్వీకరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో గస్తీ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని, ప్రజలకు 24 గంటల భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు, వివిధ మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ**




**భద్రాద్రి బ్యూరో, జూలై 03 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు.తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థను తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని అధికారులకు, భద్రతా సిబ్బందికి సూచించారు.అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పనపల్లిలో గ్రామంలో ఇద్దరి మధ్య ఘర్షణ

### ---ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

**కన్నాయిగూడెం,జులై3(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో నామని



శంకర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నామని శంకర్ మరో వ్యక్తి మధ్య వివాదం చోటుచేసుకోగా శంకర్పై ఇటుక రాయితో దాడి చేసినట్లు తెలిపారు. తీవ్ర గాయాలైన శంకరు 108 సిబ్బంది ఈఎంటి కళ్యాణ్, పైలట్ రవీందర్ సహకారంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్ , జులై 3 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో 14 వ వార్డు గణేష్ నగర్ లో అండర్ డ్రైనేజీ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,12 వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, 17 వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమా మహేశ్వరి సాయిలు,16 వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాస్, కో ఆప్షన్ సందగల్ల విజయ సతీష్ ,పస్తం గంగరాములు,కాలనీ వాసులు వర్కాల రవి, కామిషెట్టి చంద్ర శేఖర్ ఉడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లలితకళాతోరణనికి పూర్వ వైభవం తీసుకురావాలి



**వనపర్తి, జులై 3 (తెలంగాణ వాణి బ్యూరో)**
వనపర్తి పట్టణంలో పాత బస్టాండ్‌లో ఉన్నా ఎన్టీఆర్ లలితకళాతోరణం భవనం గతంలో సాహితి, కూచిపూడి, యోగా, కరాటే, సంగితం, ఎన్నో సమాజిక కార్యక్రమాలు జరిగేవి గత 8 సంవత్సరాల నుండి మునిసిపాలిటీకి సంబంధిచిన్నా, పాత సామానులు, బ్లీచింగ్ బ్యాగులు, సున్నం సంచులు, గదులలో ఉంచడం వల్లన కార్యక్రమాలకు సమస్యగా ఉంది.కావున ఎన్టీఆర్ లలితకళాతోరణం భవనంలో ఉన్నా మున్సిపాలిటీ సామానులు ఖాళీ చేయించి లలితకలాతోరణం భవనం సాహితీ , కళలు, యోగా, కరాటే సామాజిక కార్యక్రమాలకు నిర్వాహణకు అందజేయాలని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, యోగా మాస్టర్ ఓంకార్, స్వర్ణముఖి ఆర్ట్స్ అకాడమీ నీరజా దేవి, కరాటే మాస్టర్ శేఖర్, కలసి మున్సిపల్ కమీషనర్ నిరంజన్ కి, వార్డు కౌన్సిలర్ బ్రహ్మంకి వినతి పత్రం అందచేశారు .

## టేకులపల్లి నూతన ఎస్ఐ తిరుపతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు





**టేకులపల్లి, జూలై 3 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె. తిరుపతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, భట్టి యువసేన ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేయాలని కోరారు. పోలీసు--ప్రజల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, భట్టి యువసేన నాయకుడు నవీన్ కుమార్ దంతోజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్‌లతో పాటు స్థానిక సర్పంచులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, భట్టి యువసేన ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి, జూలై 3 (తెలంగాణ వాణి)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా అధికారులు పనిచేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శుక్రవారం టేకులపల్లి మండలం తొమ్మిదో మైలు తండాలో జరుగుతున్న ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. బీఎల్ఓలతో మాట్లాడి ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని, బీఎల్ఓలు--బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం తొమ్మిదో మైలు తండా కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు కోరం సురేందర్,మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్,సర్పంచ్ బానోత్ పూర్ణతో,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి : జులై 3, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా గర్భిణీలకు సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్, ప్రతి గర్భిణికి తప్పనిసరిగా రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్న గర్భిణులకు అవసరమైన మందులు, పోషకాహార సలహాలు అందించి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కొత్తకోట మండలం రాయినిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, అలాగే అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కిచెన్ షెడ్ ప్రారంభించి, నూతన తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యంతో పాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాయిని పేట పాఠశాలకు జిల్లా కలెక్టర్ తన నిధుల నుంచి రూ.23.80 లక్షలు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, ఇందుకు ప్రత్యేకంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధస్సు (ఏ×) విద్యను కూడా ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైన ఉపాధ్యాయ బృందం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మరింత సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, రాయినిపేట సర్పంచ్ భాగ్యలక్ష్మి, డి ఎస్ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ అంకిత్



**టేకులపల్లి, జూలై 3 (తెలంగాణ వాణి)**
: రైతులు యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించి పారదర్శకంగా ఎరువులు పొందాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. శుక్రవారం టేకులపల్లి మండలంలో పర్యటించిన ఆయన బొమ్మనపల్లి పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగులను, 9వ మైలు తండాలో ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించిన కలెక్టర్, యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు చేయడంతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. కేజీబీవీ, జూనియర్ కళాశాలలో విద్యార్థుల వసతులు, భోజనం, పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, పనిచేయని ఆర్‌వో ప్లాంట్‌ను వెంటనే మరమ్మతు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. కంప్యూటర్ ల్యాబ్‌లను సమర్థంగా వినియోగించి విద్యా ప్రమాణాలు, ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## ములుగు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా సల్లూరి సతీష్ నియామకం





**ములుగు, జూలై 3 (తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా వాజేడు మండలం అయ్యవారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సల్లూరి సతీష్‌ను జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారు. మంత్రి సీతక్క ఆయనకు నియామక ఉత్తర్వుల ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా సల్లూరి సతీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ వర్గాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. నూతన బాధ్యతలు చేపట్టిన సల్లూరి సతీష్‌కు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఉచిత యూపీఎస్సీ,సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు,జులై3(తెలంగాణ వాణి):**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2027ఇకు సంబంధించిన సి సాట్ ఉచిత శిక్షణ కార్యక్రమం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,దివ్యాంగులకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల చివరి తేదీ 12 జూలై 2026 అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న వరంగల్‌లోని సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు .ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేసి, హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.కావున జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలు,ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం **tsstudycircle.co.in** వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు.

## ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంలో పాల్గొన్న తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సీపీ రెడ్డి



**తెల్లాపూర్ జూలై 3 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ (**SIR**) కార్యక్రమంలో తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సీపీ రెడ్డి పాల్గొన్నారు. 396, 399, 401, 405 బూత్‌ల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పడగరాయిగుట్టలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్‌నగర్, జూలై 3 (తెలంగాణ వాణి)**
స్వయంభూ శ్రీ పడగరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎద్దుల సురేష్‌రెడ్డి--ప్రతిభ దంపతులు అన్నదానానికి సహకరించారు. ఈ సందర్భంగా వారు అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూలై 4 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ బోర్ఖడే హేమంత్



**ములుగు, జూలై 3 (తెలంగాణ వాణి)**
జిల్లాలో కురిసే భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహిం చిన కలెక్టర్, లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో ముందుగానే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామం నుంచి మండల స్థాయి వరకు అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన సహాయక చర్యలు, అత్యవసర సేవలు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**గడ్డిపల్లి, జూలై 3 (తెలంగాణ వాణి):**
గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఇంగ్లిష్ మాధ్యమ విద్య అందించేందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ.250 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే. నరసింహంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2,500 మంది విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన బోర్డింగ్ విద్య అందించేలా ఈ పాఠశాలను నిర్మిస్తున్నామని, 2027 నాటికి పనులు పూర్తి చేసి అదే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# అక్కన్నపేటలో స్మశానవాటిక భూ ఆక్రమణ ఆరోపణలు

**హుస్నాబాద్ జుల్లై (తెలంగాణ వాణి ఆర్ సి)**
అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ స్మశానవాటిక భూమిని కొంతమంది అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాల కోసం పరిరక్షించాలని కోరుతూ గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న అక్కన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గతంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం పనిచేసిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పగా, ప్రస్తుతం అదే వ్యక్తులు ప్రభుత్వ భూములను



ఆక్రమించేందుకుప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై తక్షణమేచట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, సర్వే నంబర్ 387/+లో మొత్తం 4 ఎకరాల ప్రభుత్వ భూమిఉందన్నారు. ఇందులో 2 ఎకరాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సి) కోసం ప్రొసీడింగ్స్ ఉన్నాయని, అలాగే 20 గుంటలు వైకుంఠధామానికి, 20 గుంటలు నర్సరీకి, 20 గుంటలు డంపింగ్ యార్డ్‌కు, మరో 20 గుంటలు బొందలగడ్డకు రెవెన్యూ శాఖ కేటాయించిందని తెలిపారు. అయితే, భూమిని కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఈ భూమితో ఎలాంటి సంబంధం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వారి భూమి సర్వే నంబర్ 387/డి లోనిదని, ఆ భూమిని గతంలో తండా ప్రాంతంలోని గిరిజనులకు విక్రయించారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ విలువ పెరగడంతో ప్రభుత్వ భూమిపై హక్కులు ఉన్నట్లు ప్రచారం చేస్తూ ఆక్రమణకుప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని వెంటనే రక్షించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సీఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

**---అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**



**ములుగు,జులై3(తెలంగాణ వాణి):**
సిఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదశించారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ నేత్ర ప్రకాష్, సంబంధిత అధికారులతో ధాన్యం నిల్వ కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత ప్రమాణాల ప్రకారం సిఎంఆర్ ను నిల్వ కేంద్రాలకు తరలించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వ, రవాణా, మిల్లింగ్ ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ధాన్యం సి ఎం ఆర్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని తెలిపారు.

## హర్ వాయిస్'తో బాలికల్లో నాయకత్వ లక్షణాల వికాసం



**దేవరకొండ, జూలై 3 (తెలంగాణ వాణి):**
యుక్తవయసు బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన పెంపొందించేందుకు వాయిస్-4 సంస్థ నిర్వహిస్తున్న 'హర్ వాయిస్' కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), ముండిగొండలో నిర్వహించిన శిక్షణలో 159 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఆటలు, చర్చలు, వివిధ కార్యాచరణల ద్వారా జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగమైన 'సఖి పీర్ లీడర్‌షిప్' ద్వారా నాయకత్వ లక్షణాలు కనబరిచిన బాలికలకు ప్రత్యేక శిక్షణ అందించి, తోటి విద్యార్థులకు మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతున్నారు. 2024--25లో 256 మందికి పైగా బాలికలు 'సఖి'లుగా ఎంపికై నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. వాయిస్-4 వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా బాలికలు ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని తమ హక్కులపై అవగాహనతో పాటు సమాజంలో సానుకూల మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి ఎదుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హనుమకుమారి, ఉపాధ్యాయులు, వాయిస్-4 ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముత్తంగి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

**- రూ.2.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**



**పటాన్‌చెరు, జూలై 3 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
ముత్తంగి డివిజన్‌లో ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో రూ. 2.37 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, బోర్‌వెల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య వసతులు, రక్షిత తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం

**-బట్ట సంచుల పంపిణీతో అవగాహన**



**రామకృష్ణాపూర్, జూలై 03 (తెలంగాణ వాణి):**
పట్టణంలోని బీ జోన్ సెంటర్లో ప్రపంచ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ సేవా సంఘం ఆధ్వర్యంలో బట్ట సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నులిగొండ సత్యం మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని బట్ట సంచులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, జీవరాశులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను అలవర్చుకోవాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాంత బాధ్యులు మంద వేణు, మాజీ అధ్యక్షుడు వనం సత్యనారాయణ, ద్వితీయ ఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వేముల వెంకటేశం, రాజేష్ కన్నా, సభ్యుడు గోక శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రజలకు బట్ట సంచులను పంపిణీ చేశారు.

## కూడా లేఔట్ వేలంలో అక్రమాలపై బీఆర్ఎస్ ఆందోళన..

**అక్రమ అరెస్టులను ఖండించిన దాస్యం వినయ్ భాస్కర్**

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో,( జులై 3 )**
: కూడా లేఔట్ భూముల వేలం ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. అధికార మదంతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. భద్రకాళి అమ్మవారి ఆలయానికి తడి బట్టలతో వెళ్లి నిరసన తెలపడానికి వచ్చిన మాజీ కూడా చైర్మన్, ఉద్యమకారుడు మర్రి యాదవ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని, ఎలాంటి పిలుపు ఇవ్వని తనను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. పేదలకు చెందాల్సిన భూములను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు. కూడా లేఔట్ భూముల వేలంలో అక్రమాలు నూటికి నూరు శాతం జరిగాయని, ఫార్మసిస్టులు, వైద్యులు, ఎన్నారైలను బెదిరించి వేలంలో పాల్గొనకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని ఆరోపించారు. గజానికి సుమారు రూ. 1.50 లక్షల మార్కెట్ విలువ ఉన్న భూములను సిండికేట్‌గా వ్యవహరించి రూ. 60 వేల నుంచి రూ. 65 వేలకే కట్టబెట్టారని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి పెరిగిందని, ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సిన టెండర్లను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తూ కమిషన్ల దందాకు పాల్పడుతోందని విమర్శించారు. వేలం ప్రక్రియలో అక్రమాలు జరగలేదని ప్రభుత్వం భావిస్తే, వెంటనే ప్రస్తుత వేలాన్ని రద్దు చేసి పూర్తి పారదర్శకతతో ఆన్‌లైన్ విధానంలో మళ్లీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన కాకుండా వ్యక్తిగత పాలన సాగుతోందని ఆరోపించిన ఆయన, ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు.



## మిత్రుడికి చేయూతగా పూర్వ విద్యార్థులు

**రామకృష్ణాపూర్,జూలై 03 (తెలంగాణ వాణి)**
సింగరేణి హై స్కూల్ 1988--89 తెలుగు మీడియం బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ సహచరుడు చింతల రామ్ మురళిచారి కుమార్తె వివాహానికి రూ. 57 వేల ఆర్థిక సహాయం అందించి స్నేహబంధాన్ని చాటిచెప్పారు. శుక్రవారం ఆర్.కే.సి.ఓ.ఏ క్లబ్‌లో జరిగిన వివాహ వేడుకలో ఈ మొత్తాన్ని అందజేశారు. పాఠశాల అనుబంధం జీవితాంతం కొనసాగాలని, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహమని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న రామ్ మురళిచారి సహచర మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్:జులై 03 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం సమీ పంలో ఉన్న ఈవీఎం గోదాం ను శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిదు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహి స్తున్న పోలీస్ గార్డులు నిరంత రం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలొ అర్బన్ తహసిల్దార్ రాజేష్,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బి జె పి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ ఎంఐఎం పార్టీ ప్రతినిది మజీద్ హుమైన్,సయ్యద్ ఇబ్రహీం, టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్,సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్ బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పోలీసు వాహనాల నిర్వహణకు నూతన కార్ హైడ్రాలిక్ వ్యవస్థ ప్రారంభం.

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**



**ఆదిలాబాద్, జులై : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లా పోలీసు శాఖలో వాహనాల నిర్వహణను మరింత ఆధునికంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన నూతన కార్ హైడ్రాలిక్ లిఫ్ట్ వ్యవస్థను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శాస్త్రోక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగాన్ని పరిశీలించి, వాహనాల మరమ్మతులకు అవసరమైన విడిభాగాలు, మెకానిక్ పనిచేసే గదిని తనిఖీ చేశారు. పోలీసు వాహనాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ, అత్యవసర విధులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూతన హైడ్రాలిక్ వ్యవస్థతో వాహనాల మరమ్మతులు వేగవంతంగా, నాణ్యతతో నిర్వహించేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక , డీఎస్పీ కమటం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు టి. మురళి, ఎన్. చంద్రశేఖర్ మరియు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేతలను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

**గంగుల కమలాకర్**

**కొత్తపల్లి:జులై 03 (తెలంగాణ వాణి)**
చేనేత రంగాన్ని బలో పేతం చేసేందుకు,నేత కార్మి కుల కుటుంబాలను ఆదుకు నేందుకు గత కేసీఆర్ ప్రభు త్వం ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలను చేపట్టిందని మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని కొత్తపల్లిలో జరిగిన చేనేత పారిశ్రామిక,సహకార సంఘం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొని, పాలక వర్గాన్ని సన్మానిం చారు.?ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ "తెలంగాణలో చేనేత కార్మి కులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్ర మే.సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దే శంతోనే,రాష్ట్ర ప్రజలకు పండుగల సందర్భంగా అందించే చీరల తయారీ బాధ్యతలను కేసీఆర్ ప్రభుత్వం వారికి అప్పగిం చింది" అని గుర్తు చేశారు. ?ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. వస్త్రాల టెండర్లను ఇతర రాష్ట్రాలకు అప్పగించడం ద్వారా స్థానిక చేనేత కార్మికు ల కడుపు కొడుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.రాబోవు రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,ప్రభుత్వం రాగానే మళ్లీ చేనేత కార్మికులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్,చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మునిం దర్,ఉపాధ్యక్షులు చంద్ర మౌళి,కార్యదర్శి హను మాండ్లు,మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితర నాయ కులు పాల్గొన్నారు.



## కల్హేర్ లో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్**

**సంగారెడ్డి :నారాయణఖేడ్, జులై 3 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, డీఎస్పీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభంతో పరిసర ప్రాంత ప్రజలకు మరింత వేగవంతమైన పోలీస్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఆధునిక వసతులతో కూడిన ఈ పోలీస్ స్టేషన్ ద్వారా నేరాల నియంత్రణ, ఫిర్యాదుల స్వీకరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో గస్తీ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని, ప్రజలకు 24 గంటల భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు, వివిధ మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 2న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి: మేకల దాసు




**లక్షెట్టిపేట, జూలై 3 (తెలంగాణ వాణి):**
ఆగస్టు 2న మంచిర్యాలలో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పిలుపునిచ్చారు. శుక్రవారం లక్షెట్టిపేటలో జరిగిన ఏఐటీయూసీ మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ, కార్మిక హక్కుల కోసం దేశంలో తొలి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి కార్మిక హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ‘జన నాయకుడు’ రిలీజ్‌కు లైన్ క్లియర్...
## విజయ్ చివరి సినిమా సెన్సార్ పూర్తి చేసుకుందా?

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జోసెఫ్ విజయ్ నటించిన చివరి చిత్రం ‘జన నాయగన్’ (తెలుగులో ‘జన నాయకుడు’) మరోసారి వార్తల్లో నిలిచింది. రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్‌కు సంబంధించిన సమస్యల కారణంగా సినిమా విడుదల ఆలస్యమవుతుండగా, ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోయాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు ముందుగానే ప్రకటించారు. గతంలో ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో ఎదురైన ఇబ్బందులతో ఆ ప్రణాళిక వాయిదా పడింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతేడాది డిసెంబర్‌లో చిత్రాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ పరిశీలనకు పంపారు. అయితే సినిమాలోని కొన్ని రాజకీయ అంశాలు, సంభాషణలపై సెన్సార్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అనంతరం కొన్ని న్యాయపరమైన అంశాలు కూడా తెరపైకి రావడంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది.దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడు సెన్సార్ సమస్యలు పరిష్కార దశకు చేరుకున్నాయని కోలీవుడ్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో ‘జన నాయగన్’ చిత్రానికి జదీఖీజ ‘ఖా’ సర్టిఫికేట్ జారీ చేసిందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారని పోస్టులు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, ఇంకా సెన్సార్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో క్లియరెన్స్ వచ్చే అవకాశముందని మరికొందరు పేర్కొంటున్నారు. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం లేదా జదీఖీజ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ‘ఖా’ సర్టిఫికేట్ మంజూరైందనే విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేం. రాజకీయాల్లోకి వెళ్లే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ‘జన నాయగన్’పై అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.సినిమా విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకసారి విడుదల తేదీ ప్రకటిస్తే, విజయ్ సినీ ప్రయాణానికి ముగింపు పలికే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు.




## ‘లెనిన్’ అంటే కమ్యూనిజం కాదు.. టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లెనిన్’ చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ‘లెనిన్’ అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ ‘లెనిన్ బాబు’ అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు. దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి ‘లెనిన్’ అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.




## దసరా బరిలో మెగాస్టార్..
## ‘విశ్వంభర’ విడుదల తేదీ ఖరారు!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ‘విశ్వంభర’ విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా 2026, అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. ది వెయిట్ ఈజ్ ఓవర్! మెగాస్టార్ చిరంజీవి ఎపిక్ ఫాంటసీ ‘విశ్వంభర’ దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ ‘బింబిసార’ చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ‘అంజి’, ‘జగదేకవీరుడు అతిలోకసుందరి’ చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## ‘నాగబంధం’ రిలీజ్‌కు ముందు బంపర్ ఆఫర్..
## ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు కొత్త ప్లాన్!

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన ‘నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్’ సినిమా జులై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం ‘బై వన్ గెట్ వన్’ (దీూ+ూ) ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. ‘నాగబంధం’ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా సినిమాలో ఉపయోగించిన ఎఖీశ, ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌తో పాటు సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. రిలీజ్‌కు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ‘నాగబంధం’కు దీూ+ూ ఆఫర్ ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో ఈ వ్యూహం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో ఎంత మేర సక్సెస్ అవుతుందో చూడాలి.




## కౌంట్‌డౌన్ మొదలు.. ‘ది ఒడిస్సీ’ నుంచి కొత్త ట్రైలర్ విడుదల!

ప్రపంచవ్యాప్తంగా సినిమా లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ విజువల్ వండర్ ‘ది ఒడిస్సీ’ నుంచి సరికొత్త ‘కౌంట్‌డౌన్ ట్రైలర్’ విడుదలైంది. యూనివర్సల్ పిక్చర్స్ రిలీజ్ చేసిన ఈ ఫైనల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా అమాంతం పెంచేసినట్లు తెలుస్తుంది. గ్రీక్ పురాణాల నేపథ్యంలో ఒక అద్భుతమైన యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ట్రోజన్ యుద్ధం తర్వాత ఇథాకా రాజు ‘ఒడిస్సియస్’ తన సొంత రాజ్యానికి, భార్య వద్దకు తిరిగి రావడానికి చేసిన 10 సంవత్సరాల సుదీర్ఘమైన, ప్రమాదకరమైన ప్రయాణమే ఈ సినిమా కథాంశం. ఈ చిత్రంలో ఒడిస్సియస్‌గా హాలీవుడ్ స్టార్ నటుడు మాట్ డామన్ నటిస్తుండగా, అతని భార్య పెనెలోప్ పాత్రలో అన్నే హాత్వే కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో సముద్రపు తుఫానులు, యుద్ధ సన్నివేశాలు, భయంకరమైన సైక్లోప్స్ (భారీ ఆకారంలో ఉండే రాక్షసులు) సైరెన్స్ ఎదుర్కొనే దృశ్యాలను గ్రాండ్‌గా చూపించారు. ఈ చిత్రంలో టామ్ హాలండ్, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండయా, లుపితా న్యాంగో, షార్లిజ్ థెరాన్ వంటి స్టార్ నటులు నటిస్తుండగా.. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం జూలై 17న గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com